


# మన దునియా

Our News Our World

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
మన దునియా
మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాలు, మండలాలు మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది.
రిపోర్టర్లు కావాలి.

సంప్రదించండి...
9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 255 | మే 13 బుధవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-





జిల్లాలో కల్తీ కల్లు వ్యాపారం మూడు పూలు.. ఆరు కాయలుగా సాగుతోంది. అల్రాజోలం లాంటి నిషేధిత మత్తు పదార్థాలతో కల్లు తయారు చేస్తున్నా.. అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. ఫలితంగా సామాన్య ప్రజలు ఆస్పత్రుల పాలవుతున్నారు. కల్తీని కట్టడి చేయాల్సిన అధికారులు.. తెర వెనుక వ్యాపారులకు సహకరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**తనిఖీలు ఎక్కడ? అధికారులు మౌనం?**

**మామూళ్ల మత్తులో అధికారులు**

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:మోపాల్:**

9ల్లాలో కల్లు దుకాణాలు వందల సంఖ్యలో ఉన్నాయి. జనవాసాల మధ్య, పాఠశాలలు, ఆలయాల పక్కనే ఉన్నా.. 100 మీటర్ల దూరంలోనే ఉన్నాయంటూ అధికారులు కొలతలు కొలిచి మరీ వ్యాపారులకు సహకరిస్తున్నారు.. జిల్లాలో అనేక చోట్ల అల్ప్రాజోలం, డైజోఫాం, తేదీ అయి పోయిన టాబ్లెట్స్తో కల్లు తయారు చేస్తున్నట్లు ఆరోప ణలు వినిపిస్తున్నారు. గతంలో గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ ఈత చెట్లు ఉండేవి. క్రమక్రమంగా వాటి సంఖ్య తగ్గుతూ వచ్చింది. దాంతో కల్లు లభించక ప్రజలు అల్లాడే క్రమంలో మత్తు పదార్థాలతో కల్లును తయారు చేయడం ప్రారంభించారు. ఆ కల్లుకు అలవాటు పడిన ప్రజలు మత్తు తక్కువగా ఉంటే పిచ్చిగా ప్రవర్తించే స్థాయికి చేరుకున్నారు.

**నామమాత్రంగానే దాడులు**

కల్తీ కల్లు ఘటనలపై మీడియాలో కథనాలు వచ్చి నప్పుడో లేదా ఏదైనా ఘటన జరిగినప్పుడు మాత్రమే అధి కారులు స్పందిస్తున్నారు. అప్పటికప్పుడు చుకాణాల వద్దకు వెళ్లి హడావుడి చేసి.... ప్రజల ముందు శాంపిల్స్ తీ సుకున్నట్లుగా చేస్తున్నారు. అధి కారులు దాడులకు వచ్చే విషయం ముందుగానే కల్లు ముత్తేదారులకు సమాచారం వెళ్లోంది. అధికారులు వచ్చే లోపు వారికి చూయించేందుకు మత్తు కలపని కల్లును అందుబాటులో ఉంచుతున్నారు. అధికారులు వాటి నుంచే శాంపిల్స్ సేకరించి ల్యాబ్లకు పంపిస్తున్నారు..

**నో కల్తీ.. కల్లు ఒరిజినల్..**

అధికారులు సేకరించిన శాంపిల్స్ ల్యాబు పంపేక్రమంలో నిర్వాహకులు తమ పనిలో నిమగ్నమవుతున్నారు. అధికా రులు ప్రజల ముందు ఒక శాంపిల్ తీసుకుని ల్యాబ??కు పంపే శాంపిల్స్ మార్చుతు స్నట్టుగా ఆరోపణలున్నా యి. ఒకవేళ అదే శాంపిల్ పంపినా వచ్చే రిపోర్టులు తారుమరయ్యేలా నిర్వా హకులు చక్రం తిప్పుతున్న ట్టుగా ప్రచారం సాగుతోంది.

**అధికారుల అండ..**

జిల్లాలో కల్తీ కల్లు వ్యాపారం జోరుగా సాగు తుందని అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి. చెట్ల ద్వారా తీసిన కల్లును విక్రయిం చాలని చెప్పాల్సిన అధికారులు వ్యాపారులకు అండగా నిలుస్తున్నారని బహిరంగంగానే చర్చ సాగుతోంది. ఫలితంగా కల్తీ కల్లు వ్యాపారం విచ్చలవిడిగా సాగుతోంది. కల్తీని కట్టడి చేసి ప్రజల ప్రాణాలను రక్షించాల్సిన అధికారులు అటువైపు దృష్టి సారించడం లేదని తెలుస్తోంది. ఏదైనా ఘటన జరిగినప్పుడే ఉన్నతాధికారులు ఆదేశిస్తేన

(మిగతా 2వ పేజీలో..)

## షణ్ముగం నివాసానికి విజయ్... అన్నాడీఎంకే రెబెల్ ఎమ్మెల్యేలతో కీలక భేటీ

### తమిళనాడు అసెంబ్లీలో రేపే బలపరీక్ష

### విజయ్ టీవీకేకు మద్దతు ప్రకటించిన షణ్ముగం నేతృత్వంలోని ఎమ్మెల్యేలు

### పూర్తిగా ప్రమాదంలో పడిపోయిన అన్నాడీఎంకే ఉనికి

తమిళనాడు రాజకీయాల్లో మే 10న విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పరిస్థితులు అత్యంత వేగంగా మారుతున్నాయి. రేపు (మే 13) జరగనున్న ఫ్లోర్ టెస్ట్ కు ముందు అన్నాడీఎంకేలో చీలిక రావడం విజయ్ ప్రభుత్వానికి పెద్ద ఊరటనిచ్చే పరిణామం అని చెప్పవచ్చు.ప్రభుత్వ ఏర్పాటుకు ముందు మెజారిటీ మార్క్ (118)కు కొద్దిగా దూరంలో

(మిగతా 2వ పేజీలో..)



## ములుగు జిల్లా ఏటునాగారం మండలం వీరాపురం గ్రామానికి చెందిన సోలం సురేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మంత్రి సీతక్క

**మన దునియా, వాజేడు, మే 12**

తుడుం దెబ్బ మాజీ అధ్యక్షుడు సొలం సురేష్ నేడు గుండెపోటుతో ఆకస్మికంగా మరణించడం అత్యంత విచారకరం ఈ విషయాన్ని తెలుసుకున్న గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి ధనసరి సీతక్క (అనసూయ )తీవ్ర దిగ్భాంతి వ్యక్తం చేశారు పార్టీ అభివృద్ధి కోసం సురేష్ చేసిన సేవలు స్మరించుకుంటూ ఆయన మరణం పార్టీకి తీరనిలోటు అని పేర్కొన్నారు అలాగే ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఈ కష్ట సమయంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు ఇటువలే మృతి చెందిన సోలాం సురేషు కుటుంబానికి మంత్రి

2



## నీట్ పేపర్ లీకేజీ, రద్దు... కేంద్రంపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

### విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడుతోందని ఆగ్రహం

### పరీక్ష రద్దు కేంద్రం వైఫల్యమన్న కేటీఆర్

2024లో కూడా ప్రశ్నాపత్రం



(మిగతా 2వ పేజీలో..)

## నర్సులకు తెలంగాణ సర్కార్ బంపర్ గిఫ్ట్.. 2 వేలకుపైగా ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ నేడు!

**మన దునియా,హైదరాబాద్:మే 12**

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు మరో శుభవార్త అందించింది. ఇంటర్నేషనల్ నర్సెస్ డే సందర్భంగా రాష్ట్ర ఆరోగ్యశాఖలో భారీ స్థాయిలో నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీ చేపట్టింది. రాష్ట్ర ఆరోగ్యశాఖలో ఎంపికైన 1919 మంది నర్సింగ్ ఆఫీసర్లకు నేడు తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నియామక పత్రాలను అందజేయనున్నారు.ఈ కార్యక్రమం హైదరాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కాలేజీ గ్రౌండ్స్ లో నేడు సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్నారు. భారీ సంఖ్యలో అభ్యర్థులు హాజరుకానుండటంతో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తాగునీరు, కూర్చునే సదుపాయం, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు అధికారులు తెలిపారు.రాష్ట్ర ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న 1919 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులతో పాటు లేబర్

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

### నర్సులకు తెలంగాణ సర్కార్ బంపర్ గిఫ్ట్.. 2 వేలకుపైగా ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ నేడు!




(మొదటి పేజీ తరువాయి)

డిపార్ట్‌మెంట్‌లో మరో 257 పోస్టులను కూడా భర్తీ చేస్తున్నారు. ఈ నియామక ప్రక్రియను మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా పారదర్శకంగా నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ భారీ నియామకాలతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో సిబ్బంది కొరత తగ్గి వైద్యసేవలు మరింత మెరుగుపడనున్నాయని ఆరోగ్యశాఖ అధికారులు భావిస్తున్నారు. కొత్తగా నియమితులయ్యే నర్సింగ్ ఆఫీసర్లు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రులు, వైద్య కళాశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సేవలు అందించనున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసేవల విస్తరణకు ఈ నియామకాలు ఎంతో ఉపయోగపడనున్నాయని పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ నర్సెస్ డే సందర్భంగా ఈ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం విశేషంగా మారింది. కరోనా సమయంలో నర్సులు అందించిన సేవలను ప్రభుత్వం గుర్తు చేసుకుంటూ, ప్రజారోగ్య పరిరక్షణలో వారి పాత్ర అత్యంత కీలకమని కొనియాడింది. భారీ స్థాయిలో ఉద్యోగాల భర్తీతో ఎంపికైన అభ్యర్థుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. చాలా కాలంగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న తమకు ఇది గొప్ప అవకాశం అని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఆరోగ్యరంగాన్ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం మరిన్ని నియామకాలు చేపట్టే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తమవుతోంది.

# కల్లు కట్టడేది..!

చర్యలు తీసుకుని చేతులు దులుపుకుంటున్నట్టుగా తెలు స్తోంది. ఇలాగే కొనసాగితే కల్తీకల్లు తాగి అనారోగ్యం పాలవుతున్న బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి.

**కఠిన చర్యలు తీసుకోవడంలో విఫలం**

జిల్లాలో కల్తీ కల్లు వ్యాపారం జోరుగా సాగుతున్నా అధి కారులు కఠిన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తు న్నారన్న ఆరోపణలున్నాయి. ఇకనైనా ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకుని కఠిన చర్యలు తీసుకుంటారా.. లేదా అనేది వేచి చూడాలి.

### షణ్ముగం నివాసానికి విజయ్... అన్నాడీఎంకే రెబెల్ ఎమ్మెల్యేలతో కీలక భేటీ

నిలిచిన టీవీకే అధినేత విజయ్ క్రమంగా పలు పార్టీల నుంచి మద్దతు లభించింది. రేపు (మే 13) బలపరీక్ష నేపథ్యంలో, అన్నాడీఎంకే సీనియర్ నేత సీవీ షణ్ముగం నాయకత్వంలో సుమారు 30 మంది ఎమ్మెల్యేలు విజయ్‌కు మద్దతు ఇచ్చేందుకు సిద్ధమవ్వడం సంచలనం రేపింది. తాజాగా రెబల్ నేత షణ్ముగం ఇంటికి విజయ్ స్వయంగా వెళ్లారు. షణ్ముగం, వేలుమణి సహా 30 మంది ఎమ్మెల్యేలతో ఆయన భేటీ అయ్యారు. ఈ సమావేశంలో భవిష్యత్తు రాజకీయ వ్యూహాలు, మంత్రి పదవుల కేటాయింపుపై ఈ భేటీలో విజయ్ చర్చించినట్లు సమాచారం. ఈ పరిణామం విజయ్ ముఖ్యమంత్రిగా తన అధికారాన్ని సుస్థిరం చేసుకోవడానికి మార్గం సుగమం చేసింది. పార్టీపై పట్టు కోల్పోయిన పళనిస్వామికి ఇప్పుడు కేవలం 17 మంది ఎమ్మెల్యేలు మాత్రమే మిగిలి ఉన్నారు. గత ఎన్నికల్లో పొత్తుల విషయంలో ఆయన అనుసరించిన మొండి వైఖరే పార్టీలో అసంతృప్తికి, తాజా చీలికకు ప్రధాన కారణమని సొంత పార్టీ నేతలే బహిరంగంగా విమర్శిస్తున్నారు. షణ్ముగం, వేలుమణి వంటి కీలక నేతలు విజయ్ వైపు మొగ్గు చూపడంతో అన్నాడీఎంకే ఉనికి ఇప్పుడు ప్రమాదంలో పడింది.



# నీట్ పేపర్ లీకేజీ, రద్దు... కేంద్రంపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

లీకైందన్న కేటీఆర్

వైద్య విద్య జాతీయ అర్హత పరీక్ష (నీట్–యూజీ) 2026 పరీక్ష రద్దుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. లక్షలాదిమంది విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని ధ్వజమెత్తారు. ప్రశ్నాపత్రం లీకేజీ కారణంగా పరీక్ష రద్దు పరిస్థితి రావడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యమని అన్నారు. ఇది కేంద్రానికి సిగ్గుచేటు అన్నారు. ఎన్డీయే వైఫల్యం విద్యార్థులకు శాపంగా మారిందని అన్నారు. ఏకంగా వందకు పైగా ప్రశ్నలు పరీక్షకు ముందు రోజే లీక్ అయ్యాయని ఆరోపించారు. కష్టపడి చదివిన విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024లో కూడా ప్రశ్నాపత్రం లీకైందని గుర్తు చేశారు. ఎన్డీయే ప్రభుత్వం వైఫల్యం వల్లే మరోసారి అలాంటి పరిస్థితి వచ్చిందని దుయ్యబట్టారు. నీట్ పేపర్ లీకేజీ, పరీక్ష రద్దుపై తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి స్టాలిన్ కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీతో లక్షలాది మంది విద్యార్థులు మానసిక వేదనకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష లీకేజీతో ప్రతి దశలో మోసాలు కనబడుతున్నాయని విమర్శించారు. నీట్ పరీక్ష వ్యవస్థే పెద్ద కుంభకోణమని, ప్రతి సంవత్సరం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. ప్లస్ టూ పరీక్షల్లో స్కోర్ ఆధారంగా ఎంబీబీఎస్ సీట్లు కేటాయించే పాత విధానం తిరిగి అమలు చేయాలని డిమాండ్ చేశారు.



# బీఆర్ఎస్ కీలక నేతలతో కేసీఆర్ భేటీ

**ఎర్రవెల్లి ఫాంహౌస్ లో కీలక సమావేశం నిర్వహించిన కేసీఆర్**
**పార్టీ సంస్థాగత మార్పులు, భవిష్యత్తు కార్యాచరణపై దిశానిర్దేశం**
**పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడంపై ఫోకస్**



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన ఎర్రవెల్లి ఫాంహౌస్ లో కీలక సమావేశం జరిగింది. పార్టీ సంస్థాగత మార్పులు, భవిష్యత్తు కార్యాచరణపై ఈ భేటీలో స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో, పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడంపై కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయడం... జిల్లా, నియోజకవర్గాల వారీగా పార్టీ ఇన్‌ఛార్జుల నియామకం, అలాగే అంతర్గత కమిటీల ఏర్పాటుపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడానికి ఈ సంస్థాగత మార్పులు దోహదపడతాయని నాయకత్వం భావిస్తోంది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు, పార్టీ ప్రధాన కార్యదర్శులు, శాసనసభ, మండలి పక్షాల ప్రముఖ నేతలు పాల్గొన్నారు. హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మధుసూదనాచారి, ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు తక్కెళ్లపల్లి రవీందర్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, బండ ప్రకాశ్ ముదిరాజ్, వి. గంగాధర్ గౌడ్, జోగినపల్లి సంతోశ్ కుమార్, నారదాసు లక్ష్మణరావు, ఆర్. శ్రవణ్ కుమార్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, టి. జీవన్ రెడ్డి, సోమా భరత్ కుమార్ గుప్తా, సత్యవతి రాథోడ్, రావుల చంద్రశేఖర్ రెడ్డి తదితరులు సమావేశానికి హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా సురేశ్ రెడ్డి, మహమూద్ అలీ, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు మరియు ఇతర రాజకీయ సవాళ్లపై ఈ సమావేశంలో నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రభుత్వ విధానాలపై పోరాటం చేస్తూనే, ప్రజల్లోకి పార్టీని మరింత సమర్థవంతంగా తీసుకువెళ్లేందుకు అవసరమైన ప్రణాళికలను ఈ సమావేశంలో సిద్ధం చేసినట్లు సమాచారం. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా పార్టీ విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించాలని, అలాగే జిల్లా పర్యటనల ద్వారా క్యాడర్‌తో నేరుగా మమేకం కావాలని కేసీఆర్ సూచించినట్లు తెలుస్తోంది.

# 'నీట్' పరీక్ష లీకేజీపై స్పందించిన రాహుల్ గాంధీ

కేవలం వైఫల్యం కాదు విద్యార్థుల భవిష్యత్తుపై జరిగిన నేరమన్న రాహుల్ గాంధీ వైద్య విద్య జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష(నీట్–యూజీ) 2026కు సంబంధించిన ప్రశ్నాపత్రం లీకైనట్లు వచ్చిన వార్తలపై లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. దాదాపు 22 లక్షలమంది నీట్ పరీక్షను రాశారని గుర్తు చేశారు. ఆ విద్యార్థులు పడిన కష్టాన్ని, వారి కలలను బీజేపీ సారథ్యంలోని అవినీతి వ్యవస్థ ఛిన్నాభిన్నం చేసిందని ఆయన 'ఎక్స్' వేదికగా మండిపడ్డారు. నీట్ పరీక్ష రద్దయిందని, దీంతో లక్షలాది మంది విద్యార్థుల కఠోర శ్రమ, త్యాగాలు, కలలు చిన్నాభిన్నమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల కోసం కొందరి తండ్రులు రుణాలు తీసుకున్నారని, మరికొందరి తల్లులు బంగారం అమ్మేశారని పేర్కొన్నారు. లక్షలాది మంది విద్యార్థులు ఎన్నో నిద్రలేని రాత్రులు కష్టపడి చదివితే, వారికి దక్కిన ప్రతిఫలం 'పేపర్ లీకేజీ–పరీక్ష రద్దు' అని ధ్వజమెత్తారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, విద్యా వ్యవస్థలో వ్యవస్థీకృతమైన అవినీతి పేపర్ లీకేజీకి నిదర్శనమని మండిపడ్డారు. ఇది కేవలం వైఫల్యం కాదని, యువత భవిష్యత్తుపై జరిగిన నేరమని విమర్శించారు. ప్రతిసారి పేపర్ మాఫియా ఎలాంటి శిక్ష లేకుండా తప్పించుకుంటోందని అన్నారు. కానీ విద్యార్థులు శిక్ష అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష లీకేజీ కారణంగా విద్యార్థులు మరోసారి అదే మానసిక ఒత్తిడి, ఆర్థికపరమైన భారం, అస్థిరతను భరించాల్సి వస్తోందని అన్నారు. ప్రధాని మోదీ చెబుతోన్న అమృత్ కాలం దేశానికి విషమయంగా మారిందని అన్నారు.




మన దునియా
RNI Number
మన అక్షరం – మన ప్రపంచం
మే । బుధవారం । 13 । 2026


# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏ సమస్య వచ్చిన కలెక్టర్లదే బాధ్యత: సీఎం రేవంత్ రెడ్డి!

**మన దునియా,హైదరాబాద్:మే 12**

రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,అన్నారు. క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోళ్ల తీరును పరిశీలించాలని చెప్పారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడా లని, జిల్లా కలెక్టర్లు సంబంధిత అధికా రులను ఆదేశించారు. గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చూసుకోవా లని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటిక ప్పుడు గోడౌన్స్?కు తరలించాలన్నారు. రాష్ట్రంలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లపై సీఎం రేవంత్‌రెడ్డి,తన నివాసంలో మంగళ వారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం మాట్లాడారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొ న్నారు. ధాన్యం సేకర ణలోని సమస్యలపై వివరాలను తెలుసు కున్నారు. గత కొద్ది రోజులుగా ధాన్యం సేకరణలో కొంతమంది అధికారుల నిర్లక్ష్యంతో తీవ్ర జాప్యం జరుగు తుందని రైతన్నలు ఆవేదనను వ్యక్తం చేశారు.

లారీలు అందుబాటులో ఉండాలి!




సేకరించిన ధాన్యాన్ని తరలించేందుకు సరిపడా లారీలను అందుబాటులోకి తీసు కురాని కాంట్రాక్టర్లను ఉపేక్షించవద్దని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొ న్నారు. అవసరమైతే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు బుక్? చేయాలని చెప్పారు. ధాన్యం తరలింపునకు అవసరమైన వాహ నాలను అందుబా టులో ఉండేలా చూడాలని రవాణా శాఖ కమిషనర్?కు ఆదేశాలు జారీ చేశారు.

# దేశవ్యాప్తంగా నీట్ పరీక్షలు రద్దు!

**త్వరలో కొత్త షెడ్యూల్ ప్రకటిస్తామన్న ఎన్ టి ఏ**

**మన దునియా,హైదరాబాద్:మే 12**



నీట్ పరీక్ష పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది, మే 3న దేశవ్యాప్తంగా జరిగిన వైద్య, విద్యా, ప్రవేశ పరీక్షలను రద్దు చేస్తున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించింది. లీకైన పత్రాలకు అసలు ప్రశ్న పత్రంతో పోలికలు ఉండడంతో ఈ నిర్ణ యం తీసుకున్నారు. విద్యార్థులు ఇప్పటికే నీట్ -2026 కోసం చేసిన రిజిస్ట్రేషన్ అలాగే కొనసాగుతుం దని ఎన్ టి ఏ, తెలిపింది. ఎంపిక చేసిన పరీక్ష కేంద్రా ల్లోనే మళ్లీ పరీక్ష నిర్వహించే అవకాశం ఉందని వెల్లడించింది. మళ్లీ కొత్తగా దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని, అదనంగా ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవస రం కూడా లేదని స్పష్టం చేసింది.కొత్త పరీక్ష తేదీలు, అడ్మిట్ కార్డ్ వివరాలు అన్నీ కేవలం ఎన్ టి ఏ అధికారిక వెబ్‌సైట్ ద్వారానే ప్రకటిస్తామని పేర్కొంది. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలు, ఫేక్ మెసేజ్‌లను నమ్మవద్ద ని హెచ్చరించింది. విద్యార్థులు, తల్లిదం డ్రులు కేవలం అధి కారిక సమాచారాన్నే అనుసరించాలని సూచించింది.

# పదివేల కోసం ప్రాణాలే తీశారు

**మద్యం మత్తులో.. మహిళా వ్యామోహంతో ప్రాణాలు పోగొట్టుకున్న కేశవులు..**

**షాద్ నగర్ శివారు హత్య కేసును చేధించిన పోలీసులు**

**కేసును చేధించిన పోలీసులకు రివార్డులు అందించిన డిసిపి శిరీష**

**మన దునియా,షాద్ నగర్:మే 12**

జేబులో ఉన్న పదివేల రూపాయల కోసం ఓ మహిళతో సహా ఇద్దరు వ్యక్తులు ఒక వ్యక్తిని దారుణంగా చంపిన సంఘటన షాద్ నగర్ శివారులో వెలుగు చూసింది. ఈ హత్య దంతాన్ని అత్యంత వేగంగా దర్యాప్తు చేసి మొత్తానికి పోలీసులు సేవించారు. ఈ కేసులో నిందితులైన పులం గోవిల బజార్ అన్న, బైన్ల యాదమ్మలను అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. కేసు వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం సర్దార్ నగర్ కు చెందిన శ్రీనివాసరావు ఫామ్ హౌస్ లో పనిచేసే కేశవులు ఈనెల 9వ తేదీన మధ్యాహ్నం యజమాని దగ్గర 50,000 తీసుకొని పరిగి వెళ్ళాడు. తమ భూమికి సంబంధించిన వివాదంలో లాయర్ తో మాట్లాడి రూ. 40000 చెల్లించి పదివేలు జేబులో పెట్టుకొని పరిగి నుంచి రాత్రి 8:30 కి తిరుగు ప్రయాణమయ్యాడు. 9:30 కి షార్ట్ నగర్ బస్టాండ్ లో దిగి భార్య పద్మకు తాను ఇంటికి వస్తున్నట్లు చెప్పాడు. తరువాత ఆమె ఎంత ఫోన్ చేసినా స్పందించలేదు. అయితే మరుసటి రోజు వీర్లపల్లి వెళ్లే మార్గంలో ఓ వెంచర్లో అతని మృతదేహం కనిపించింది. దీని విచారణ చేపట్టిన పోలీసులు అతను కేశవులుగా గుర్తించి భార్య పద్మక్క సమాచారం అందించారు. ఇక్కడి నుంచి కేసు విచారణ ప్రారంభమైంది. ఏసీపీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సీఐ సీతారాం ఈ కేసు విచారణ చేపట్టారు.

**ఇలా వెలుగులోకి..**

నిందితుడు అక్కడే వదిలేసిన రక్తపు మరకలతో ఉన్న షర్టు ద్వారా పోలీసులు అతడిని గుర్తించి అదుపులోకి తీసుకోవడంతో అసలు వివరాలు వెలుగులోకి వచ్చాయి. పరిగణించి 9:30 కి షాద్ నగర్ బస్టాండ్ లో దిగిన కేశవులు సమీపంలో ఉన్న లక్కీ వైన్స్ వద్దకు వెళ్లి మద్యం సేవించాడు. అక్కడ అతనికి పుల్లం గోవిల బజరన్న పరిచయం అయ్యాడు. అతని వద్ద డబ్బులు ఉన్నాయని గుర్తించి వాటిని ఎలాగైనా కొట్టివేయాలని పథకం రచించాడు. పరిచయం పెంచుకొని కలిసి మద్యం సేవించారు. ఆ తర్వాత బయటకు వచ్చింది నిలబడక అదే సమయానికి బైన్ల యాదమ్మ అనే మహిళ అక్కడ మద్యం తీసుకునేందుకు వచ్చింది. ఆమెను చూసి కేశవులు మనసుపడ్డాడు. అది గ్రహించిన భజరన్న అతన్ని ఉచ్చులోకి దించాడు. ఆమెతో వెయ్యి రూపాయలు బేరమాడి ఇద్దరిని తీసుకొని వీర్లపల్లి రోడ్డులో గల ఓ వెంచర్లోకి తీసుకువెళ్లాడు. అక్కడ యాదమ్మ ను చాటుకు తీసుకువెళ్లి అతడిని చంపేస్తే మరో వెయ్యి అదనంగా ఇస్తానని చెప్పి ఆశపెట్టాడు. అలా అక్కడున్న బండరాయితో మోది యాదమ్మ సహకారంతో కేశవులు ను చంపేసి అతని దగ్గర ఉన్న డబ్బులు దొంగిలించి పరారయ్యాడు. అదే రోజు రాత్రి గద్వాలకు వెళ్లి మరసటి రోజు తిరిగి వచ్చాడు. అప్పటికే షాద్ నగర్లో అతను ఉంటున్న ఇంటి వద్ద మకాం వేసిన పోలీసులు అతనిని అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. అనంతరం అతని వద్ద నుంచి 3900 స్వాధీనం చేసుకున్నారు. అతనితో పాటు యాదమ్మను కూడా అరెస్టు చేసి రిమాండ్కు పంపారు.

**పోలీసులకు రివార్డులు..**

ఈ కేసును విజయవంతంగా చేదించిన పోలీసులను షాద్ నగర్ డిసిపి శిరీష అభినందించారు. కేసులో అత్యంత వేగంగా పురోగతి సాధించిన పోలీసులకు ఆమె రివార్డులు అందించారు..




# ఎసిబి కి చిక్కిన పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్..

**మన దునియా,కొమురవెల్లి:మే12**



10 వేలు లంచం తీసుకుంటూ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ భర్త ఎసిబి అధికారులకు చిక్కారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఎసిబి అధికారుల కథనం ప్రకారం.. కొమురవెల్లి గ్రామానికి చెందిన ఫిర్యాదుదారుడి ప్లాట్‌లో గ్రామ పంచాయతీ వారు డ్రైనేజీ పైప్‌లైన్ వేశారు.ఆ పైప్‌లైన్‌ను అక్కడ నుంచి తొలగించాలనే అధికారిక పని కోసం పంచాయతీ కార్యదర్శి గడ్డం రాజు గౌడ్ పది వేల రూపాయల లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఎసిబిని ఆశ్రయించడంతో పక్కా ప్రణాళికతో అధికారులు పట్టుకున్నారు.సర్పంచ్ భర్త ద్వారా నగదు స్వీకరణ... సోమవారం సాయంత్రం 4.40 గంటల సమయంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలోనే లంచం డబ్బులు తీసుకుంటుండగా అధికారులు దాడి చేశారు.పంచాయతీ కార్యదర్శి ఆదేశాల మేరకు సర్పంచ్ గొల్లపల్లి పద్మ భర్త గొల్లపల్లి అంజనేయులు.. ఆ పది వేల రూపాయలను స్వీకరించారు. ఎసిబి అధికారులు వారిద్దరినీ పట్టుకుని, లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు.పంచాయతీ కార్యదర్శి ఆదేశాల మేరకు సర్పంచ్ గొల్లపల్లి పద్మ భర్త గొల్లపల్లి అంజనేయులు.. ఆ పది వేల రూపాయలను స్వీకరించారు. ఎసిబి అధికారులు వారిద్దరినీ పట్టుకుని, లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు.

# కాషాయమయంగా కొండగట్టు దేవాలయం

**మన దునియా,జగిత్యాల జిల్లా: మే 12**



హనుమాన్ పెద్ద జయంతి వేడుకలకు కొండగట్టు క్షేత్రం ముస్తాబైంది, ఈరోజు మంగళవారం జరగను న్న కొండగట్టు పెద్ద జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు హనుమాన్ భక్తులతో పాటు... దీక్షపరుల రాకతో కొండగట్టు పరిసరాల ప్రాంతాలు కాషాయమయంగా మారాయి వివిధ రాష్ట్రాల, జిల్లాల నుంచి వేలాదిగా తరలివస్తున్నారు జైశ్రీరామ్ నినాదాలతో మారుమోగుతుంది,జయంతి వేడుకల సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారికి తెల్లవారు జాము నుండే ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ప్రభుత్వం తరపున అధికార యంత్రాంగం అంజన్నకు పట్టు వస్త్రాలను సమర్పించ నుంది. అంజన్న నామ స్మరణతో కొండగట్టు పరిసరాలు మారు మోగుతున్నాయి. సోమవారం రాత్రి కొండగట్టు దేవాల యానికి చేరుకున్న కొందరు దూర ప్రాంతాల దీక్షపరులు అంజన్నకు ముడుపు లు ముట్టజెప్పి కళ్యా ణకట్ట భవనంలో మాలవిరమణ చేసి వెళ్తున్నారు. భారీగా తరలివస్తున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుం డా జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. తాగునీరు, చలువ పందిళ్లు, ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు, ట్రాఫిక్ నియంత్రణకు భారీగా పోలీసులను మోహరించారు. స్వామి వారి దీక్ష విరమణ చేసే భక్తుల కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు.

# ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించిన బండి భగీరత్?

**మన దునియా,హైదరాబాద్:మే 12**

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరత్, ఫోక్సో కేసులో కీలక పరిణా మం చోటుచేసుకుంది, పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో నమో దైన ఫోక్సో కేసులో మధ్యంతర బెయిల్ కోసం బండి భగీరథ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై హైకోర్టు మే 14న విచారణ చేపట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం.దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది..ఇక ఈ కేసు విచారణ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బండి భగీరథ్ కేసుపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చెయ్యాలని డీజీపీ సీవీ ఆనంద్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ కేసు సున్నితమైనది కావడంతో మహిళా ఐపీఎస్ అధికారిణి కూకట్ పల్లి డీసీపీ రితిరాజ్, పర్యవేక్షణ లో దర్యాప్తు కొనసాగించాలని డీజీపీ నిర్ణయించారు. ఇప్పటికే బాధితురాలి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేయడం జరిగింది. సిట్ ఏర్పాటు నేపథ్యంలో మరోసారి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసే అవకాశం ఉంది. మరోవైపు బండి భగీ రథ్ కోసం పోలీసుల గాలింపు కొనసాగు తోంది. ఈ కేసుకు సంబంధించి అన్ని ఆధారాలను సేకరిస్తు న్నామని, నేరం రుజువైతే నిందితుడిని కచ్చితంగా అరెస్ట్ చేస్తామని డీసీపీ రితిరాజ్ స్పష్టం చేశారు.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# చట్టం ముందు అందరూ సమానమే: సీఎం రేవంత్ రెడ్డి!

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడికి బిగుస్తున్న ఉచ్చు!**

**మన దునియా,హైదరాబాద్:మే 11**



కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు ఇప్పుడు తెలంగాణలో హాట్ టాపిక్ గా మారింది, ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తీవ్రంగా స్పందిం చారు. ఫోక్సోకేసు పై సమగ్ర విచారణ కోసం ప్రత్యేక టీం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, పోలీస్ అధికారులను ఆదేశించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేంద్రమంత్రి కుమారుడిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ నెల 8వ తేదీనే బాధితురాలి తల్లి నుంచి ఫిర్యాదు అందినప్పటికీ, ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సీవీ ఆనంద్‌ను ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఈ కేసులో తాత్సారం చేయడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. చట్టం ముందు అందరూ సమానమే నని, ఇలాంటి సున్ని తమైన కేసుల్లో నిర్ల క్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. ముఖ్య మంత్రి ప్రశ్నలకు స్పందించిన డీజీపీ, గత కొన్ని రోజులుగా ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లలో పోలీసు యంత్రాంగం నిమగ్నమై ఉందని వివరించారు. భద్రతా కారణాల దృష్ట్యా సిబ్బంది అందరూ ఆ విధుల్లో బిజీగా ఉండటం వల్లే ప్రాథమిక విచారణలో కొంత జాప్యం జరిగిందని తెలిపారు. అయితే ప్రస్తుతం కేసు నమోదు చేశామని, పూర్తి వివరాలను సేకరిస్తున్నామని సీఎంకు నివేదించారు.

ప్రత్యేక బృందాల ఏర్పాటు!

ఈ కేసును అత్యంత ప్రాధాన్యతతో స్వీకరించాలని రేవంత్ రెడ్డి, ఆదేశించినట్లు తెలుస్తుంది, బాధిత బాలికకు న్యాయం జరిగేలా చూడాలని, ఇందు కోసం ప్రత్యేక విచారణ బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో సాక్ష్యాలను సేకరించి, నివేదికను త్వరగా సమర్పించా లని, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా దర్యాప్తు సాగాలని స్పష్టం చేశారు.

# జాతీయ స్థాయిలో అన్నమయ్య ఖ్యాతిని చాటిన చిన్నారి!..

**నేషనల్ స్పెల్ బీ విజేత శైలేష్ గౌడ్‌ను అభినందించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

**మన దునియా,మదనపల్లి, మే 11:**

గ్రామీణ ప్రభుత్వ పాఠశాల నుంచి జాతీయ స్థాయికి ఎదిగి అన్నమయ్య జిల్లా ప్రతిష్టను దేశవ్యాప్తంగా చాటిన చిన్నారి విద్యార్థి బి. శైలేష్ గౌడ్‌ను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ముంబైలో ఏప్రిల్ 22న నిర్వహించిన నేషనల్ లెవల్ స్పెల్లింగ్ బీ పోటీలలో దేశవ్యాప్తంగా ప్రతిభావంతుల మధ్య పోటీపడి.. జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన శైలేష్ గౌడ్ (2వ తరగతి విద్యార్థి)ను సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సత్కరించారు.ఈ సందర్భంగా విద్యార్థి శైలేష్ గౌడ్ నైపుణ్యాన్ని కలెక్టర్ కొద్దిసేపు పరీక్షించి.. విద్యార్థి ప్రతిభకు ముగ్ధులయ్యారు. విద్యార్థికి మనస్ఫూర్తిగా అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పెద్దమండ్యం మండలం వెలిగల్లు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న శైలేష్ గౌడ్, తన చిన్న వయస్సులోనే అసాధారణ ప్రతిభ కనబరచడం ఎంతో గర్వకారణమన్నారు. ఉపాధ్యాయుడు బి. మధుకర్ రెడ్డి సమర్థమైన మార్గదర్శకత్వంలో జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయి పోటీలలో వరుసగా ప్రథమ స్థానాలు సాధించి, అనంతరం జాతీయ స్థాయిలో దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థల విద్యార్థులతో పోటీపడి సెకండ్ ర్యాంక్ సాధించడం అన్నమయ్య జిల్లాకే గర్వకారణమని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతంలోని సాధారణ తరగతి గది నుంచి దేశ స్థాయి వేదికపై నిలవడం ప్రతి విద్యార్థికి స్ఫూర్తిదాయకమని కలెక్టర్ తెలిపారు. "ఆత్మవిశ్వాసం, పట్టుదల, కష్టపడి సాధించాలనే తపన, ఉపాధ్యాయుల సమర్థమైన మార్గదర్శకత్వం ఉంటే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా అత్యున్నత శిఖరాలను అధిరోహించగలరని శైలేష్ విజయం మరోసారి నిరూపించిందని" అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందని, ఆ ప్రతిభను గుర్తించి సరైన దిశలో తీర్చిదిద్దితే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించడం సాధ్యమని పేర్కొన్నారు. శైలేష్ సాధించిన విజయం జిల్లాలోని వేలాది మంది విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు.ఈ సందర్భంగా విద్యార్థి శైలేష్ గౌడ్‌ను, ఆయన తండ్రి కిషోర్, అలాగే విద్యార్థిని నిరంతరం ప్రోత్సహించి విజయపథంలో నడిపించిన ఎస్‌జీటీ ఉపాధ్యాయుడు బి. మధుకర్ రెడ్డిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.జిల్లా విద్యాశాఖ పనితీరును మరింత మెరుగుపరచుకొని గ్రామీణ ప్రాంత విద్యార్థులను జాతీయ స్థాయి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. భవిష్యత్తులో కూడా ప్రభుత్వ పాఠశాలల నుంచి మరెందరో విద్యార్థులు దేశ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.జిల్లా కలెక్టర్ అభినందనలు అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఉపాధ్యాయుడు మధుకర్ రెడ్డి, విద్యార్థి శైలేష్, విద్యార్థి తండ్రి కిషోర్ తెలిపారు. ఈ విజయానికి వెన్నుదన్నుగా నిలిచిన విద్యాశాఖ అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి డా. కె. సుబ్రహ్మణ్యం, సమగ్ర శిక్ష ఏపీసీ అనురాధ, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలి

**బాధితురాలికి న్యాయం చేయాలని బీఆర్ఎస్ డిమాండ్**

**మన దునియా ప్రతినిధి కమలాపూర్**



మైనర్ బాలికపై జరిగిన అత్యాచార ఘటనలో నిందితుడిని వెంటనే అరెస్టు చేసి బాధితురాలికి న్యాయం చేయాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని హుజూరాబాద్, జమ్మికుంట, వీణవంక, కమలాపూర్ మండల కేంద్రాల్లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో వారు ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు.పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసిన తర్వాత సెక్షన్లు మార్చి కేసును బలహీనపరిచే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. రెండేళ్లుగా బాధితురాలు వేధింపులు ఎదుర్కొంటున్నప్పటికీ ఇప్పటివరకు నిందితుడిని అరెస్టు చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు.గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "నేరం చేసిన వారు ఎవరైనా కఠిన చర్యలు తప్పవు" అని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఇప్పుడు కేంద్రమంత్రి తనయుడి పేరు బయటకు రావడంతో ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు.రైతుల సమస్యలపై కేటీఆర్ నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులపై వెంటనే నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేసిన పోలీసులు, ఈ ఘటనలో మాత్రం నిందితుడిపై చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీజేపీ నాయకుల అరాచకాలకు రాష్ట్ర ప్రభుత్వం కవచంగా మారిందని ఆరోపించిన బీఆర్ఎస్ నేతలు, బాధితురాలికి న్యాయం జరిగే వరకు దశలవారీ ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు,నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలి,బాధితురాలికి పూర్తి న్యాయం చేసి, పోక్సో కేసును బలహీనపరిచే కుట్రలు ఆపాలి అని,బి ఆర్ ఎస్ కార్యకర్తలు హెచ్చరించారు

## ఏడు రోజుల విద్య వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా రెండో రోజు ఏటూరునాగారం డిగ్రీ కాలేజీల్లో యోగా మరియు ధ్యాన కార్యక్రమం నిర్వహించిన అధ్యాపకులు





**మన దునియా ,వాజేడు,మే 12**

తెలంగాణ ప్రభుత్వం మరియు కమిషనర్ ఆఫ్ కాలేజీ యెట్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారంలో తేదీ 12- 05- 2026 ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏడు రోజుల విద్య వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు యోగ మరియు ధ్యాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ డి నవీన్ సిహెచ్ వెంకయ్య డాక్టర్ పి జ్యోతి కనీస్ ఫాతిమా సంపత్ జీవవేణి భావన భాస్కర్ శ్రీకాంత్ మరియు బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# నిజామాబాద్‌లో విషాదం..వైద్యుల నిర్లక్ష్యానికి పసికందు బలి

**ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

తల్లిదండ్రులు తమ తమ బిడ్డకి చిన్నపాటి అస్వస్థత చేస్తే, నయమవుతుందన్న నమ్మకంతో ఆస్పత్రికి తీసుకొచ్చారు. కానీ, ఆ నమ్మకమే వారి పాలిట శాపమైంది. వైద్యుల నిర్లక్ష్యం ఆ దంపతుల సంతానాన్ని చిదిమేసింది. 16 నెలల పసికందు ప్రాణం గాలిలో కలిసిపోవడంతో ఆ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

**అసలేం జరిగిందంటే..**

జక్రాన్‌పల్లి మండలం పడకల్ తండాకు చెందిన శిరీష, నరేష్ దంపతుల కుమారుడు నిక్షిత్ (16 నెలలు). సోమవారం రాత్రి బాబుకు వాంతులు, విరేచనాలు కావడంతో నీరసించిపోయాడు. దీంతో హుటాహుటిన జిల్లా కేంద్రంలోని సెక్యూర్ చైల్డ్ కేర్ ఆస్పత్రికి తరలించారు. బాబును పరీక్షించిన వైద్యులు.. రక్తహీనత ఉందని, హార్ట్ బీట్ తక్కువగా ఉందని చెబుతూ చికిత్స ప్రారంభించారు.

**ప్రాణం తీసిన మందు..**

చికిత్స పొందుతున్న క్రమంలో బాబు ఒంటిపై దద్దుర్లు రావడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు వైద్యులను ప్రశ్నించారు. వారు గ్లూకోజ్ సెలైన్‌లో ఇంజెక్షన్ ఇచ్చి ఎక్కించారు. అయితే మంగళవారం ఉదయం ఎంఆర్ఐ స్కాన్ తీయించి తీసుకురాగానే బాబు పరిస్థితి విషమించింది. కాసేపటికే బాబు కన్నుమూశాడని వైద్యులు చెప్పడంతో ఆ తల్లిదండ్రులు ఒక్కసారిగా కుప్పకూలిపోయారు.

**ఆస్పత్రి ఆవరణలో బంధువుల ఆందోళన..**

తమ కళ్ల ముందే ఆడుకోవాల్సిన బిడ్డ విగతజీవిగా పడి ఉండటంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. "మా బిడ్డను అన్యాయంగా చంపేశారు" అంటూ ఆస్పత్రి ముందు బంధువులు, తండా వాసులు ఆందోళనకు దిగారు. పండంటి బాబును నిర్లక్ష్యంతో పొట్టనబెట్టుకున్న వైద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్రిక్తత నెలకొనడంతో ఒకటవ టౌన్ ఎస్హెచ్ఓ రఘుపతి ఆధ్వర్యంలో పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

**విచారణ జరుపుతున్న పోలీసులు..**

ఈ ఘటనపై బాబు తండ్రి నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. బాబు మృతిపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఎస్?హెచ్?వో రఘుపతి తెలిపారు. 16 నెలల ప్రాయంలోనే ఆ పసికందు లోకాన్ని విడిచి వెళ్లడం ఆ తండాలో తీవ్ర విషాదాన్ని నింపింది.



మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం
మే । బుధవారం । 13 । 2026



# ఓ రామ శ్రీరామ జై జై రామ అంటూ హనుమాన్ జయంతి







**మన దునియా. హనుమకొండ:**

హనుమాన్ జయంతి నీ అభిషేకాలతో దర్శనమిచ్చిన హనుమంతుడు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం నందు దివి 12-5-2026 మంగళ వారము రోజున ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం పద్మాక్షి రోడ్ హనుమకొండ నందు ఉదయము స్వామివారికి పంచామృత అభిషేకము అలంకరణ కవచం అర్చన లు జరుపబడినది హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించడమై నది ధ్వ జారోహణ పూర్ణాహుతి జరిపించడమైనది ఆంజనేయం మున్నూరు కాపు పర్వస్ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం అన్నప్రసాద వితరణ జరిగినది మంచి కార్యక్రమంలో రెండు వేల మంది స్వాములు భక్తులు పాల్గొన్నారు హనుమాన్ స్వాములకు ఇరుముడి 800 మంది స్వాములకు కట్టడం జరిగినది 30 డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల కోమల కిషన్ ఏడో డివిజన్ మాజీ కార్పొరేటర్ వేముల వాసు తోట పవన్ మరియు కమిటీ అధ్యక్షులు గందె కృష్ణ ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవికుమార్ కరు దశరథ మాదాసు మొగలయ్య అంబటి నరేందర్ గంద్ర ది సుధాకర్ గంట సత్యం పాల్గొన్నార దేవాలయాల అర్చకులు రామాచారి ఆధ్వర్యంలో స్వాములకు ఇరుముడి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి స్వాములకు ఇరుముడి కట్టడం జరిగింది కార్యక్రమ అనంతరము బిక్ష ఏర్పాట్లు చేయనిది కార్యక్రమంలో స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకొన్నారు

# బండి సంజయ్ కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేయాలి





**బండి భగీరథ్ పైన కటిన చర్యలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారిణి నియమించింది**

**ప్రజా ప్రభుత్వంలో ధనిక, బీద తేడాలండువు అందరికీ ఒకటే చట్టం , న్యాయం**

**ప్రెస్ మీట్ లో నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా ప్రతినిధి మే; 12.**

ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలలో ప్రెస్ మీట్ నిర్వహించిన నిర్మల్ డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ . ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర సహాయ హోమ్ శాఖ మంత్రి బండి సంజయ్ గారు , సమాజం పట్ల,మహిళల పట్ల గౌరవం ఉంటే ఆయన కొడుకు బండి భగీరథ్ చేసిన నీచమైన పనికి బాధ్యత వహిస్తూ వారి పదవికి రాజీనామా చేయాలన్నారు.బండి సంజయ్ నిజమైన శ్రీ రాముడి భక్తుడైతే , హిందూ ధర్మం పైన ఆయనకి గౌరవం ఉంటే హానీ ట్రాప్ పేరుతో అమ్మాయిలను మోసం చేస్తూ, నీచపు పనులు చేస్తున్న ఆయన కొడుకుని సరెండర్ చేయించి చట్టానికి అప్పగించాలి.ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పేద ,దనిక అనే తేడాలు ఉండవు ప్రతి ఒక్కరికి ఒకే చట్టం వర్తిస్తుందని ముఖ్యమంత్రి అనేక సందర్భాల్లో హెచ్చరించారు.రాష్ట్రానికి దేశ ప్రధాని రావడం వల్ల అబివృద్ధి కార్యక్రమాల దృశ్య .ఈ సమస్య పైన కొంత ఆలస్యం అయినప్పటికీ వెంటనే ఇలాంటి సంఘటనలు జరగకుండా కటిన చర్యలు తీసుకోవడానికి ఒక ఐపీఎస్ ప్రత్యేక అధికారిణి నియమించి , కేసు విచారణ జరిపిస్తున్నారని , బండి సంజయ్ కొడుకు పైన అధికారులు కేసు బుక్ చేసి ఎఫైఐర్ నమోదు చేశారు . ప్రతిపక్షాలు అనవసరంగా ప్రభుత్వం పైన బురద చల్లే ప్రయత్నం చేస్తే వారికే నష్టం,బిజెపి పార్టీకి చిత్త శుద్ధి ఉంటే బండి సంజయ్ ని మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసి , పార్టీ నుండి సస్పెండ్ చేయాలన్నారు. మహిళలు ఆడపిల్లాల రక్షణ కొరకు ప్రజా ప్రభుత్వం ప్రత్యేక టిమ్ ను ఏర్పాటు చేసి ప్రతి క్షణం అగాయత్యలు జరగకుండా డేగ కన్నుల ఈగల్ టీమ్ (ప్రత్యేక బృందం) రాష్ట్రంలో అణువణువు పర్యవేక్షిస్తుంది అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో డ్రగ్స్ ,ఇతర దుర్ వ్యసనాల నుండి యువతను , విద్యార్థులను కాపాడేందుకు ప్రభుత్వ వ్యవస్త రక్షణ కవచంలా పని చేస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జనాభా లెక్కలు కులాస్పూర్ గ్రామంలో ఆకస్మిక తనిఖీ ఎమ్మార్వో, రేఖ

**మోపాల్:మన దునియా**

నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం కంజర, కులాస్పూర్ గ్రామంలో ఇంటింటా సర్వేలో ఎమ్మార్వో రేఖ నాయక్ పాల్గొన్నారు. ప్రతి ఇంట్లో కుటుంబ వివరాలు ప్రతి ఇంటికి నెంబర్ వేయడం ఆమె పరిశీలించారు. ప్రతి ఒక్కరూ జనాభా లెక్కల్లో సర్వేలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ఆమె కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం 21 గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి ఇంట సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంటింటా సర్వే మంచి ఫలితాన్ని ఇస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జలంధర్ రెడ్డి. ఎలిమినేటర్లు, గ్రామ ఉపసర్పంచ్, జి పి ఓ, తదితరులు పాల్గొన్నారు



## జాతీయస్థాయిలో ఐదు సార్లు హాకీ క్రీడల్లో పాల్గొన్న హాకీ క్రీడాకారిని సన్మానించి, అభినందించిన పోలీస్ కమిషనర్




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

నిజామాబాద్ జిల్లాకు చెందిన ప్రతిభావంతురాలు, జాతీయ స్థాయిలో ఐదుసార్లు హాకీ క్రీడల్లో పాల్గొని జిల్లా ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటిన కుమారి మాలవత్ మమతను నేడు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి . సాయి చైతన్య, ఐ.పి.ఎస్., సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చి జాతీయ స్థాయిలో ఐదుసార్లు తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించడం ఎంతో గొప్ప విషయమని, మాలవత్ మమత వంటి క్రీడాకారిణులు జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకుని అంతర్జాతీయ పోటీల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించాలని ఆకాంక్షిస్తూ, ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుని లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) ఎన్. శుభం ప్రకాష్, ధర్పల్లి సి. ఐ . బి భిక్షపతి, సిరికొండ ఎస్. ఐ. జె. రామకృష్ణ, నిజామాబాదు జిల్లా హాకీ అసోసియేషన్ ప్రెసిడెంట్ విశాఖ గంగారెడ్డి, సెక్రటరీ రమణ, హాకీ కోచ్ శ్రీ నగేష్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ మహిళా కమిషన్ చైర్ పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి..

**కమిషన్ సభ్యురాలుగా చాకలి ఐలమ్మ మనవరాలు..**

**శ్రీకాంతచారి తల్లి కాసోజు శంకరమ్మకు అవకాశం..**

**మన దునియా,హైదరాబాద్:మే 12**

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర మహిళా కమిషన్‌కు కొత్త నియామకాలు చేపట్టింది. మహిళా హక్కుల పరిరక్షణ, మహిళా సంక్షేమ కార్యక్రమాల పర్యవేక్షణ కోసం కీలకమైన తెలంగాణ మహిళా కమిషన్‌కు చైర్ పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మిని నియమించింది. అలాగే కమిషన్ సభ్యులుగా ప్రభుత్వం పలువురు ప్రముఖ మహిళలకు అవకాశం కల్పించింది. ఈ నియామకాల్లో తెలంగాణ ఉద్యమం, సామాజిక సేవ, మహిళా హక్కుల ఉద్యమాల్లో పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తోంది.

**శ్రీకాంతచారి తల్లి కాసోజు శంకరమ్మకు అవకాశం..**

తెలంగాణ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతచారి తల్లి కాసోజు శంకరమ్మను మహిళా కమిషన్ సభ్యురాలిగా రేవంత్‌రెడ్డి సర్కార్ నియమించింది. తెలంగాణ ఉద్యమ సమయంలో శ్రీకాంతచారి త్యాగం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఈ నియామకంతో తెలంగాణ ఉద్యమ కుటుంబాలకు ప్రభుత్వం గౌరవం ఇచ్చినట్లయిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**చాకలి ఐలమ్మ మనవరాలు..**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేతను కూడా కమిషన్ సభ్యురాలిగా కాంగ్రెస్ సర్కార్ నియమించింది. చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో కీలక వ్యక్తిగా గుర్తింపు పొందారు. ఆమె కుటుంబానికి ఈ నియామకంతో ప్రాధాన్యం సంతరించుకుంది.

**మరికొంత మందికి సభ్యులుగా అవకాశం..**

మహిళా కమిషన్ సభ్యులుగా శశికళ యాదవ్ రెడ్డి, సదాలక్ష్మి, రాధాభాయి, ఉజ్మా షకీరాలను కూడా తెలంగాణ ప్రభుత్వం నియమించింది. వివిధ సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించేలా ఈ నియామకాలు చేపట్టినట్లు తెలుస్తోంది.

**మహిళా సమస్యల పరిష్కారంపై దృష్టి..**

ప్రభుత్వం మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తోందని, మహిళల సమస్యల పరిష్కారంలో కమిషన్ కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వ అధికారులు భావిస్తున్నారు. తెలంగాణ మహిళా కమిషన్ మహిళలపై జరిగే అన్యాయాలు, వేధింపులు, వివక్ష అంశాలపై చర్యలు తీసుకునే కీలక సంస్థగా పనిచేస్తుంది. కొత్త కమిషన్ మహిళా భద్రత, మహిళా హక్కులు, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టే అవకాశం ఉంది.

తెలంగాణ ఉద్యమానికి గుర్తింపు..

ఈ నియామకాల్లో తెలంగాణ ఉద్యమానికి సంబంధించిన కుటుంబాలకు అవకాశం కల్పించడం విశేషంగా మారింది. శ్రీకాంతచారి కుటుంబం, చాకలి ఐలమ్మ వారసులకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ఉద్యమ చరిత్రను గుర్తు చేసిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

## కవ్వాల్ లో ఎల్లమ్మ బోనాలకు హాజరైన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





**ఖానాపూర్ ఆర్సి మన దునియా ప్రతినిధి మే: 12.**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామం ఎల్లమ్మ బోనాలకు నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టెంకాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నాం అన్నారు. త్వరలోనే ఆలయ ఆవరణలో బోర్ వేయిస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

**ప్రెస్ క్లబ్ లో అర్బన్ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు..**



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

జర్నలిస్టుల సమస్యలను ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. ఎమ్మెల్యే పుట్టినరోజును పురస్కరించుకొని మంగళవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టులు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు సంబంధించి ఇప్పటికే అసెంబ్లీలో కూడా ప్రస్తావించడం జరిగిందని గుర్తు చేశారు. తన పుట్టినరోజును పురస్కరించుకొని ప్రెస్ క్లబ్ కమిటీ వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అందరి సంక్షేమం కోసమే తన తాపత్రయమని చెప్పారు. భవిష్యత్తులో జర్నలిస్టుల సంక్షేమం కొరకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం మీడియా ప్రతినిధులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంచరెడ్డి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి సుభాష్ వాగ్మారే, కోశాధికారి రాజ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి. రాజు, నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు, సీనియర్ జర్నలిస్టు, బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, వీడియో జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు, ఎడిటర్లు, సబ్ ఎడిటర్లు, ఉర్దూ జర్నలిస్టులు, నగర జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా సర్వే, జనాభా లెక్కలు, పరిశీలించిన ఎమ్మార్వో రేఖ,





**మోపాల్:మన దునియా**

నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలంలోని నర్సింగ్ పల్లి గ్రామంలో మరియు ముదకపల్లి, కులాస్పూర్, కులస్పూర్ తండా, ఇంటింటా సర్వే నిర్వహిస్తున్న ప్రతి ఇంటికి నంబర్ ఏర్పాటు, చేశారు. మండలంలోని 21 గ్రామపంచాయతీలో ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని ఎమ్మార్వో రేఖ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిపిఓ గుణ్ణం సంతోష్, స్కూల్ టీచర్లు, గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్, నరేష్, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రుపట్ల ముప్పనపల్లి వాజేడు వెంకటాపురం గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలు







**మన దునియా ,వాజేడు ,మే 12**

ములుగు జిల్లా వాజేడు మండలం వెంకటాపురం మండలం కన్నాయిగూడెం మండలాల్లో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు శ్రీ అభయాంజనేయ స్వామి మహోత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు వేకువ జాము నుంచే ఆంజనేయ స్వామి మందిరాల వద్ద భక్తులు దర్శించుకొని సహస్రనామ అర్చనలు సింధూర పూజ నాగవల్లి దర్శనం తెల్ల జిల్లేడు పుష్పార్చనము వేద పండితుల మంత్రం మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు పండితుల మంత్రోచ్చారణ మధ్య జై శ్రీరామ్ జై ఆంజనేయ నినాదాలతో మారు మోగించారు

## కొండగట్టులో అపరిశుభ్రత.. మాల విరమణతో కాషాయమయం





**స్వాములకు తప్పని ఇక్కట్లు.. సౌకర్యాలు కల్పించని అధికారులు**

**పవిత్రమైన కోనేరు అపరిశుభ్రత**

**టాయిలెట్స్, వాడకానికి అధిక వసూళ్లు స్నానాలకు నీళ్లు సరిగా లేక భక్తుల అవస్థలు**

**మన దునియా ప్రతినిధి**

జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి జయంతి,దేవస్థానంలో మాల విరమణ సందర్భంగా భారీగా భక్తులు తరలివస్తుండటంతో ఆలయ పరిసరాలు పూర్తిగా కాషాయమయంగా మారాయి. అయితే వేలాదిగా వస్తున్న భక్తులకు కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేకపోవడంతో తీవ్ర అసౌకర్యాలు ఎదురవుతున్నాయి.ప్రత్యేకంగా హనుమాన్ దీక్ష స్వాములు కొండపైకి నడిచి చేరుకుంటుండగా సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇక ఆలయ పరిసరాల్లోని టాయిలెట్స్ పరిస్థితి మరింత దారుణంగా ఉందని భక్తులు వాపోతున్నారు. అపరిశుభ్రంగా మారిన మరుగుదొడ్లు ఉపయోగించలేని స్థితిలో ఉన్నప్పటికీ, వినియోగానికి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. స్నానాల కోసం సరిపడా నీరు లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కొండగట్టుకు వచ్చే వేలాది మంది భక్తులకు సరిపడా సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని భక్తులు మండిపడుతున్నారు. అడుగడుగునా సమస్యలు ఎదురవుతున్నాయని, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని వెంటనే శుభ్రత చర్యలు చేపట్టి, తాగునీరు, ఉచిత టాయిలెట్స్, విశ్రాంతి కేంద్రాలు ఏర్పాటు చేయాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# టాస్ గెలిచిన సన్ రైజర్స్... మ్యాచ్ గెలిస్తే మళ్లీ టాప్ ప్లేస్

**గుజరాత్ టైటాన్స్‌పై టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న సన్‌రైజర్స్ హైదరాబాద్**

**అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్ ప్లేఆఫ్స్ రేసులో కీలకం**

**గత మ్యాచ్‌లలో ఆడిన జట్లతోనే బరిలోకి దిగుతున్నామని ఇరు కెప్టెన్లు వెల్లడి**

**వరుస విజయాలతో రెండు జట్లు మంచి ఫామ్‌లో ఉండటంతో పోరుపై భారీ అంచనాలు**

**తాము కూడా బౌలింగ్ చేయాలనే భావించామని తెలిపిన గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్**

ఐపీఎల్ 2026 సీజన్‌లో ప్లేఆఫ్స్ రేసును మరింత రసవత్తరంగా మార్చే కీలకమైన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ తలపడుతున్నాయి. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా మంగళవారం జరుగుతున్న ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ టాస్ గెలిచి ముందుగా ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. ఇరు జట్లు గత మ్యాచ్‌లో ఆడిన కూర్పుతోనే బరిలోకి దిగుతున్నాయని కెప్టెన్లు స్పష్టం చేశారు.ఈ సీజన్‌లో ఇరు జట్లు అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాయి. సీజన్ ఆరంభంలో తడబడినప్పటికీ, గత ఏడు మ్యాచ్‌లలో ఆరు విజయాలు సాధించి సన్‌రైజర్స్ పటిష్టంగా మారింది. మరోవైపు, శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని గుజరాత్ టైటాన్స్ వరుసగా నాలుగు విజయాలతో జోరు మీదుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకునే అవకాశం ఉంది. సన్‌రైజర్స్ బ్యాటింగ్ లైనప్, ముఖ్యంగా హెన్రిచ్ క్లాసెన్‌తో కూడిన మిడిల్ ఆర్డర్ బలంగా ఉండగా, గుజరాత్ బౌలింగ్ విభాగం క్రమశిక్షణతో రాణిస్తోంది. దీంతో ఈ మ్యాచ్‌లో బ్యాటింగ్‌కు, బౌలింగ్‌కు మధ్య ఆసక్తికర పోరు జరగనుంది.టాస్ గెలిచిన అనంతరం సన్‌రైజర్స్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ మాట్లాడుతూ, "మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. ఈ పిచ్‌పై ఇంతకుముందు ఆడలేదు. కాబట్టి బంతితో పరిస్థితులను అంచనా వేసి, ఛేదనకు దిగడం సులభమవుతుందని భావిస్తున్నాం. మాపై ఎలాంటి ఒత్తిడి లేదు" అని తెలిపాడు. గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ, "మేం కూడా బౌలింగ్ చేయాలనే అనుకున్నాం. కానీ, గత మ్యాచ్‌లతో పోలిస్తే ఈ వికెట్ బ్యాటింగ్‌కు అనుకూలంగా కనిపిస్తోంది. మా అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తాం" అని చెప్పాడు.

సన్‌రైజర్స్ హైదరాబాద్

అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), హెన్రిచ్ క్లాసెన్, నితీశ్ కుమార్ రెడ్డి, ఆర్. స్మరణ్, సలీల్ అరోరా, ప్యాట్ కమిన్స్ (కెప్టెన్), శివాంగ్ కుమార్, హర్ష్ దూబే, ఎషన్ మలింగ, సాకిబ్ హుస్సేన్.

ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్స్: ట్రావిస్ హెడ్, లియామ్ లివింగ్‌స్టోన్, అనికేత్ వర్మ, హర్షల్ పటేల్.

గుజరాత్ టైటాన్స్

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), బి. సాయి సుదర్శన్, జోస్ బట్లర్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, జాసన్ హోల్డర్, నిశాంత్ సింధు, రాహుల్ తెవాటియా, రషీద్ ఖాన్, అర్షద్ ఖాన్, కగిసో రబాడ, మహమ్మద్ సిరాజ్. ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్స్: ప్రసిద్ధ్ కృష్ణ, సాయి కిషోర్, అనుజ్ రావత్, కుమార్ కుశాగ్ర, గ్లెన్ ఫిలిప్స్.



# ఆ సెంచరీ తర్వాత నాకంటే అతడే అర్హుడు అనిపించింది: సంజూ శాంసన్

**భారత జట్టులో స్థానం కోసం ఉన్న పోటీపై సంజూ శాంసన్ ఆసక్తికర వ్యాఖ్యలు**

**తన స్థానం కోసం ఇషాన్ కిషన్ వస్తున్నాడని ముందే గ్రహించానన్న సంజూ**

**తిరువనంతపురంలో ఇషాన్ సెంచరీ తర్వాత తనకంటే అతడే జట్టులో కరెక్ట్ అనుకున్నానని వెల్లడి**

**గత రెండేళ్లుగా జట్టుకు దూరమైన ఇషాన్, కష్టపడి తిరిగి జట్టులోకి వచ్చాడని ప్రశంస**

భారత క్రికెట్ జట్టులో చోటు దక్కించుకోవడం ఎంత కష్టమో, దాన్ని నిలబెట్టుకోవడం అంతకంటే కష్టమని అంటుంటారు. ముఖ్యంగా టీ20 ఫార్మాట్‌లో పోటీ తీవ్రస్థాయిలో ఉంది. ఈ పోటీపై టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ తాజాగా కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తన సహచరుడు ఇషాన్ కిషన్ నుంచి ఎదురైన పోటీ గురించి మనసు విప్పి మాట్లాడాడు. దేశవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణించి జట్టులోకి తిరిగి వచ్చిన ఇషాన్ కిషన్, తన స్థానం కోసం వస్తున్నాడని తాను ముందే గ్రహించానని సంజూ అంగీకరించాడు.ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీ సమయంలో చోటుచేసుకున్న పరిణామాలను సంజూ గుర్తుచేసుకున్నాడు. ఆ టోర్నమెంట్‌లో ఇషాన్ కిషన్ అనూహ్యంగా జట్టులోకి పునరాగమనం చేయగా, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు విశ్రాంతినిచ్చారు. టోర్నీ ఆరంభంలో ఫామ్ లేమితో ఇబ్బంది పడిన సంజూ శాంసన్‌ను మధ్యలో కొన్ని మ్యాచ్‌లకు పక్కనపెట్టారు. అతని స్థానంలో అభిషేక్ శర్మతో కలిసి ఇషాన్ కిషన్ ఓపెనింగ్ చేశాడు.ఈ పోటీపై ఒక పాడ్‌కాస్ట్‌లో సంజూ శాంసన్ మాట్లాడుతూ... "నిజం చెప్పాలంటే, ఇషాన్ కిషన్ ఎక్కడి నుంచో జట్టులోకి దూసుకొచ్చాడు. ముస్తాక్ అలీ ట్రోఫీలో అద్భుతంగా ఆడాడు. తన జట్టు ఝార్ఖండ్‌కు ఛాంపియన్‌షిప్ అందించాడు. అతని కథ కూడా గొప్పది. గత రెండేళ్లుగా జట్టుకు దూరమైన అతను, దేశవాళీ క్రికెట్‌లో తీవ్రంగా శ్రమించి తిరిగి తన మార్గాన్ని సుగమం చేసుకున్నాడు. అతను పరుగులు చేయడం ప్రారంభించినప్పుడే, నా స్థానం కోసం వస్తున్నాడని నాకు అనిపించింది. ఈ విషయాన్ని నేను కెమెరా ముందు ఒప్పుకుంటున్నాను" అని తెలిపాడు.ముఖ్యంగా ప్రపంచకప్‌కు ముందు తిరువనంతపురంలో ఇషాన్ సెంచరీ సాధించినప్పుడు తన ఆలోచనలు ఎలా ఉన్నాయో సంజూ వివరించాడు. "ఆ సెంచరీ తర్వాత, 'సంజూ, ఇప్పుడు ఈ స్థానాన్ని అతనికి వదిలేయ్ బాస్. నీకంటే అతడే ఎక్కువ అర్హుడు' అని నాకు నేనే చెప్పుకున్నాను. నీకు అవకాశాలు వచ్చినా పరుగులు చేయలేదు, కానీ అద్భుతమైన ఫామ్‌లో ఉన్న ఒక ఆటగాడు సిద్ధంగా ఉన్నాడు అనిపించింది. అతను ప్రతిదీ సరిగ్గానే చేసి జట్టులోకి వచ్చాడు" అని సంజూ పేర్కొన్నాడు.అయితే, ఈ ఆరోగ్యకరమైన పోటీ భారత జట్టుకు మేలు చేసింది. న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ ముగ్గురూ అర్ధ సెంచరీలతో చెలరేగి, భారత్‌కు మూడోసారి టీ20 ప్రపంచకప్ అందించడంలో కీలక పాత్ర పోషించారు.



## ఏసీబీ వలలో గంగాధర ఇన్‌ఛార్జి సబ్ రిజిస్ట్రార్.. రూ. 1.06 లక్షల అక్రమ వసూళ్ల కేసులో అరెస్టు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**



పెద్దపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గతంలో పనిచేసిన సమయంలో అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు నిర్ధారణ కావడంతో, ప్రస్తుత గంగాధర ఇన్‌ఛార్జి సబ్ రిజిస్ట్రార్ మంద కిరణ్ కుమార్‌ను మంగళవారం అవినీతి నిరోధక శాఖ (ూజదీ) అధికారులు అరెస్టు చేశారు.యూపీఐ చెల్లింపుల రూపంలోమంద కిరణ్ కుమార్ గతంలో పెద్దపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా, ఇన్?ఛార్జి సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహించారు. ఆ సమయంలో అంటే.. అక్టోబరు 27, 2025 నుంచి నవంబర్ 12, 2025 మధ్య కాలంలో తన ప్రైవేట్? అసిస్టెంట్ బిట్టు (రత్న కుమార్) ద్వారా డాక్యుమెంట్ రైటర్ల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేసినట్లు ఏసీబీ దర్యాప్తులో తేలింది. దాదాపు రూ. 1,06,500 మొత్తాన్ని యూపీఐ (ఖూ×) చెల్లింపుల రూపంలో లంచంగా స్వీకరించినట్లు అధికారులు ఆధారాలు సేకరించారు.నిజామాబాద్‌లో అరెస్టు గతేడాది నవంబర్ 14న పెద్దపల్లి కార్యాలయంలో నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో కిరణ్?కుమార్? అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. కాగా, ఆయన ప్రస్తుతం కరీంనగర్ జిల్లా గంగాధరలో విధులు నిర్వహిస్తున్నారు.సుదీర్ఘ విచారణ అనంతరం, కిరణ్ కుమార్‌ను మంగళవారం మధ్యాహ్నం 2:30 గంటలకు నిజామాబాద్‌లోని ఆయన నివాసంలో ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేశారు. ఆయన్ను కరీంనగర్‌లోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నట్లు అధికారులు వెల్లడించారు.ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1064కు, వాట్సాప్ నంబర్ 9440446106కు సమాచారం అందించాలని ఏసీబీ అధికారులు కోరారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని వారు స్పష్టం చేశారుప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1064కు, వాట్సాప్ నంబర్ 9440446106కు సమాచారం అందించాలని ఏసీబీ అధికారులు కోరారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని వారు స్పష్టం చేశారు.

## బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమ పశువుల రవాణాపై ఇందల్వాయి చెక్‌పోస్ట్ వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన పోలీస్ కమిషనర్




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా.:**

బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమ పశువుల రవాణాను అరికట్టేందుకు నేడు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్.,లి ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన ఇంటర్ డిస్ట్రిక్ బార్డర్ చెక్‌పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందితో మాట్లాడి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. రాష్ట్ర సరిహద్దుల ద్వారా అక్రమంగా పశువులను తరలించే వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని , అనుమానాస్పద వాహనాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు.వాహనాల తనిఖీల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విధుల్లో అప్రమత్తంగా ఉండాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. రాత్రి వేళల్లో రిఫ్లెక్టివ్ జాకెట్లు ధరించడం, బ్యారికేడ్లు మరియు హెచ్చరిక లైట్లు వినియోగించడం , వాహనాలను సురక్షిత ప్రాంతాల్లో నిలిపి తనిఖీలు నిర్వహించడం వంటి భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. చట్ట విరుద్ధంగా పశువుల రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో డిచ్‌పల్లి సి.ఐ వినోద్ , ఇందల్వాయి ఎస్.ఐ జి. సందీప్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## బ్లాక్ బస్టర్ హిట్ 'ధురంధర్-2' ఓటీటీలోకి వచ్చేస్తోంది... స్ట్రీమింగ్ డేట్ ఇదే!




**మే 15న జియోహాట్‌స్టార్‌లో 'ధురంధర్ 2' విడుదల**

**నెట్‌ఫ్లిక్స్‌లో సైఫ్ అలీ ఖాన్ 'కర్తవ్య' స్ట్రీమింగ్**

**యాక్షన్, థ్రిల్లర్, కామెడీ జానర్లలో అలరించనున్న సినిమాలు**

సినిమా ప్రియులకు, ముఖ్యంగా ఇంట్లోనే కూర్చుని సినిమాలు చూసే ఓటీటీ ఆడియన్స్‌కు ఈ వారం పండగలాంటిది. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వీడియో, జియోహాట్‌స్టార్ వంటి ప్రముఖ ప్లాట్‌ఫామ్‌లలో ఏకంగా 15కు పైగా కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌లు సందడి చేయనున్నాయి. వీటన్నింటిలో ప్రధాన ఆకర్షణగా రణవీర్ సింగ్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్: ది రివెంజ్' (ధురంధర్ 2) నిలుస్తోంది. 2025లో వచ్చిన సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రంలో రణవీర్ సింగ్ మరోసారి జస్కిరత్ సింగ్ రంగి పాత్రలో కనిపించనున్నారు. పాకిస్థాన్‌లోని కరాచీలో హమ్జా అలీ మజారీగా అతను ఎలా ఎదిగాడనే కథాంశంతో ఈ సినిమా సాగుతుంది. భారీ తారాగణంతో తెరకెక్కిన ఈ చిత్రంలో అర్జున్ రాంపాల్, సంజయ్ దత్, ఆర్. మాధవన్ కీలక పాత్రలు పోషించారు. 'ధురంధర్ 2' మే 15 నుంచి జియోహాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఇక నెట్‌ఫ్లిక్స్‌లో సైఫ్ అలీ ఖాన్ ప్రధాన పాత్రలో నటించిన 'కర్తవ్య' మే 15న విడుదల కానుంది. ఓ జర్నలిస్ట్ హత్య తర్వాత కుటుంబం, విధి నిర్వహణ మధ్య నలిగిపోయే ఎస్‌హెచ్‌ఓ పాత్రలో సైఫ్ నటన ఆకట్టుకోనుంది. అలాగే, యూపీ సూపర్ కాప్ అవినాష్ మిశ్రా నిజ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన 'ఇన్‌స్పెక్టర్ అవినాష్' రెండో సీజన్ కూడా అదే రోజు నెట్‌ఫ్లిక్స్‌లో రానుంది. ఇందులో రణదీప్ హుడా మరోసారి పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. ఇవే కాకుండా, రైన్ గోస్లింగ్ నటించిన సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ప్రాజెక్ట్ హైల్ మేరీ' అమెజాన్ ప్రైమ్‌లో, ప్రముఖ కమెడియన్ జీవితంపై తీసిన డాక్యుమెంటరీ 'మార్టీ: లైఫ్ ఈజ్ షార్ట్' నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి వచ్చాయి. వీటితో పాటు 'కాలిదాస్ 2', 'తిమ్మరాజుపల్లి టీవీ', 'డెవిల్ మే క్రై: సీజన్ 2' వంటి మరికొన్ని చిత్రాలు, సిరీస్‌లు కూడా ఈ వారం ప్రేక్షకులను అలరించనున్నాయి. మొత్తం మీద ఈ వారం యాక్షన్, థ్రిల్లర్, కామెడీ, సై-ఫై వంటి విభిన్న జానర్లతో ఓటీటీ ప్రియులకు ఫుల్ మీల్స్ ఖాయం.

## మహాకాళేశ్వరుడి సన్నిధిలో తమన్నా.. భస్మ హారతిలో పాల్గొన్న నటి

**ప్రఖ్యాత ఉజ్జయిని మహాకాళేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న తమన్నా**

**దైవ పిలుపు ఉన్నప్పుడే ఈ ఆలయాన్ని దర్శించుకోగలమన్న మిల్కీ బ్యూటీ**

**భస్మ హారతిని వీక్షించే అవకాశం కలగడం తన అదృష్టమని వ్యాఖ్య**

ప్రముఖ నటి తమన్నా ఈ తెల్లవారుజామున మధ్యప్రదేశ్‌లోని ప్రసిద్ధ ఉజ్జయిని మహాకాళేశ్వర ఆలయాన్ని సందర్శించారు. బ్రహ్మ ముహూర్తంలో జరిగే అత్యంత పవిత్రమైన 'భస్మ హారతి' సేవలో ఆమె పాల్గొన్నారు. సాంప్రదాయ దుస్తులు ధరించి, తన స్నేహితురాలు, నిర్మాత ప్రజ్ఞా కపూర్‌తో కలిసి ఆమె స్వామివారిని దర్శించుకున్నారు. వేద మంత్రోచ్చారణలు, గంటల నాదాల మధ్య జరిగిన ఈ క్రతువులో తమన్నా అత్యంత భక్తిశ్రద్ధలతో లీనమై ప్రార్థనలు చేస్తున్న వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దర్శనం అనంతరం తమన్నా మీడియాతో మాట్లాడుతూ, "దైవ పిలుపు ఉన్నప్పుడే ఎవరైనా ఈ క్షేత్రాన్ని దర్శించుకోగలరు. ఈ రోజు భస్మ హారతిని వీక్షించే అవకాశం కలగడం నా అదృష్టం. అక్కడ కూర్చుని ఆ ఆధ్యాత్మిక ప్రకంపనలను అనుభూతి చెందడం ఒక గొప్ప శక్తిని ఇచ్చింది" అని తన సంతోషాన్ని పంచుకున్నారు. ఆలయ గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆమె, తన రాబోయే ప్రాజెక్టులు విజయవంతం కావాలని మొక్కుకున్నారు. సినిమాల విషయానికి వస్తే, తమన్నా త్వరలో సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి 'వ్యాన్' అనే ఫోక్‌లోర్ థ్రిల్లర్‌లో నటించబోతున్నారు. ఏక్తా కపూర్, టీవీఎఫ్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 ఆగస్టు 28న రక్షా బంధన్ కానుకగా విడుదల కానుంది. మధ్య భారతదేశంలోని దట్టమైన అడవుల నేపథ్యంలో, పురాతన ఇతిహాసాలు, దేవాలయాల చుట్టూ ఈ కథ సాగనుంది. దీపక్ మిశ్రా, అరుణభ్ కుమార్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.





## శర్వానంద్ 'భోగి'.. మందారంగా డింపుల్ హయతి ఫస్ట్ లుక్

**'మందారం' అనే శక్తిమంతమైన పాత్రలో నటిస్తున్న డింపుల్**

**1960ల కాలం నాటి పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా చిత్రం**

**హైదరాబాద్‌లో వేసిన ప్రత్యేక సెట్‌లో కొనసాగుతున్న షూటింగ్**

**రక్షాబంధన్ సందర్భంగా ఆగస్టు 28న పాన్ ఇండియా రిలీజ్**

యంగ్ హీరో శర్వానంద్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'భోగి'. సంపత్ నంది దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి హీరోయిన్ డింపుల్ హయతి ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇందులో ఆమె 'మందారం' అనే పాత్రలో నటిస్తోంది. "ప్రపంచం కోరుకున్న అందం.. కానీ ఆ ఆత్మను ఎవరూ అర్థం చేసుకోలేకపోయారు" అనే క్యాప్షన్‌తో ఈ పోస్టర్‌ను విడుదల చేశారు. ఎర్ర చీరలో డింపుల్ హయతి ఎంతో పవర్‌ఫుల్‌గా, బోల్డ్‌గా కనిపిస్తోంది. చేతిలో విసనకర్ర పట్టుకుని తీక్షణంగా చూస్తున్న ఆమె లుక్, 1960ల నాటి వాతావరణాన్ని ప్రతిబింబించేలా ఉంది. ఆమె పాత్ర చాలా శక్తిమంతంగా, ఎవరినీ లెక్కచేయని తత్వంతో ఉంటుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ఇటీవలే ఈ సినిమా నుంచి మరో హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ ఫస్ట్ లుక్‌ను కూడా విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఆమె 'కందుల సులోచనా రాణి' అనే పాత్రలో మోదుగ ఆకులతో బుట్టలు అల్లే పల్లెటూరి యువతిగా కనిపించింది. ఈ చిత్రంలో శర్వానంద్ 'గంగ' అనే పాత్రలో నటిస్తున్నాడు. 1960ల కాలంలో తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులోని ఓ కల్పిత గ్రామం నేపథ్యంలో ఈ సినిమా కథ సాగుతుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌లో సినిమా షూటింగ్ వేగంగా జరుగుతోంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ సినిమాను ఆగస్టు 28న రక్షాబంధన్ కానుకగా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com